

# నవభూమి

తెలంగాణ అనుబంధం

21 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in




# హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ

- హైడ్రాకు కేబినెట్‌లో విస్తృత అధికారాలు కల్పిస్తూ నిర్ణయం
- అన్ని శాఖల మాదిరిగానే హైడ్రా పని చేయనుంది
- అన్ని అధికారాలు ఇక హైడ్రాకు ఉంటాయన్న సీఎం
- కేబినెట్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం

**హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం(సెప్టెంబర్20) సెక్రటేరియట్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించింది. హైడ్రాకు విస్తృత అధికారాలు ఇస్తూ చట్టబద్ధత కల్పించే ఆర్డినెన్స్‌పై కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. హైదరాబాద్ నగరంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని, హైడ్రా వాటిని నేలమట్టం చేస్తుందని ఇటీవల ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హైడ్రాకు కేబినెట్‌లో విస్తృత అధికారాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం తెలంగాణలో హైడ్రా కొద్ది కాలంగా హాట్ టాపిక్ అయిన విషయం తెలిసిందే. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ వస్తోంది హైడ్రా. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు చేసి నిర్మించిన భవనాలు అన్నింటినీ కూల్చివేస్తోంది. ఈ క్రమంలో హైడ్రాపై కొంత మేర విమర్శలు వచ్చాయి. బుల్డోజర్లు వినియోగించి.. నోటీసులు ఇవ్వకుండా, అధికారాలు లేకున్నా ఈ కూల్చివేతలు సాగిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తోన్న హైడ్రాకు.. విస్తృత అధికారులు ఇచ్చింది. దాంతో.. అన్ని శాఖల మాదిరిగానే హైడ్రా పని చేయనుంది. అన్ని అధికారాలు ఇక హైడ్రాకు ఉంటాయని చెప్పారు. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వడ్లపై 500 రూపాయల బోనస్ ఇచ్చే అంశంపై కూడా కేబినెట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో చర్చించారు. దీనిపై కూడా సానుకూల నిర్ణయం తీసుకుంది రాష్ట్ర మంత్రి వర్గం. ఈ ఏడాది నుంచే రైతులకు సన్న వడ్లపై రూ. 500 బోనస్ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించినట్టుగా.. మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. కోటీ మహిళా విశ్వవిద్యాలయం పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి యూనివర్సిటీగా, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తింపు. మనోహరాబాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం. ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు. కోస్గిలో ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులకు రూ. 4,637 కోట్లు మంజూరు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీకి ఆదేశం. ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్‌పీకి అదనంగా రూ. 500 చెల్లించి సన్నాలు కొనుగోలు చేయాలని నిర్ణయం. ఈ ఖరీఫ్‌లో 1.43లక్షల టన్నుల పంట వస్తుందని అంచనా. అక్టోబరు నుంచి కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీ. జనవరి నుంచి అన్ని రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## కాళేశ్వరం ఖర్చే రూ.93వేల కోట్లు.. రూ. లక్ష కోట్ల

# అవినీతి ఎలా జరిగింది.?

- మల్లన్న సాగర్‌ను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు
- సర్కార్ తీరుపై బీఆర్ఎస్ నేత హరీశ్ ఫైర్
- కాంగ్రెస్ సర్కార్‌కు చిత్తశుద్ధి ఉంటే మల్లన్నసాగర్ కాల్వలను పూర్తి చేయాలి



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐఎస్)పై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మల్లన్న సాగర్ రిజర్వాయర్, ఇతర జలాశయాలు నిరూపిస్తున్నాయని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు అన్నారు . "కేఎల్ఐఎస్ విఫలమైతే నీటిపారుదల శాఖ 21 టీఎంసీల నీటిని మల్లన్న సాగర్ లోకి ఎలా పంపుతుంది? అని హరీశ్ రావు ప్రశ్నించారు. శుక్రవారం మల్లన్న సాగర్‌ను సందర్శించేందుకు ఎమ్మెల్సీలు పి వెంకట్రామిరెడ్డి, డాక్టర్ వి యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితర నేతలు మల్లన్న సాగర్‌ను సందర్శించారు. మల్లన్న సాగర్‌లో నిజానిజాలు చూడాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికిన ఆయన.. నాలుగు జిల్లాల రైతులకు మేలు చేసే ప్రాజెక్టు కింద 90 శాతం కాల్వలను కూడా పూర్తి చేశామన్నారు. రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎడమ కాల్వలను పూర్తి చేయాలని రావుల కోరారు. మల్లన్న సాగర్ ఆయకట్టు కింద పండే ప్రతి గింజకు మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేరు వస్తుందని, అందుకే సిద్దిపేటకు గోదావరి నీళ్లను సాకారం చేశారన్నారు. మిడ్‌మానిరు నుంచి గొలుసుకట్టు రిజర్వాయర్లకు నీటిపారుదల శాఖ నీటిని ఎత్తిపోయడంతో అన్నపూర్ణ రిజర్వాయర్, రణగణనాయక సాగర్, కొండపోచమ్మ సాగర్ కూడా నీటితో నిండిపోతున్నాయని రావు తెలిపారు.

నీటి పంపింగ్ ఇంకా కొనసాగుతోంది. కేఎల్ఐఎస్ నీట మునిగిందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేసి ఊడ్చుకున్నారని అన్నారు. కెఎల్ఐఎస్, చంద్రశేఖర్ రావు, బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలన్నింటికి నిండుగా రిజర్వాయర్లు చెక్‌మేట్ అవుతాయని రావు చెప్పారు. కాలువల్లో ప్రవహించే గోదావరి నీరు ప్రతి మూలకు సత్యాన్ని చేరవేస్తుందని హరీశ్‌రావు అన్నారు. చంద్రశేఖర్‌రావు కృషికి తగిన ఫలాలు రైతులకు అందుతున్నందున ఆయన పేరు రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. 93 వేల కోట్లు ఖర్చు చేశామని పదే పదే స్పష్టం చేసినా కేఎల్ఐఎస్‌పై బీఆర్ఎస్ పార్టీ లక్ష కోట్లు కొల్లగొట్టిందని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. నదీ ప్రవాహపు నీటిని సాగునీటి పొలాలకు మళ్లించగా, కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలకు పాల్పడి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని మాజీ మంత్రి అన్నారు. మూసీకి, హైదరాబాద్‌కు గోదావరి నీటిని తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ.. రేవంత్ ప్రతిపాదిస్తున్న పనులన్నింటికీ మల్లన్న సాగర్ మూలన పడుతుందన్నారు. జలాశయాల న్నీ నీటితో కళకళలాడుతున్నా రిజర్వాయర్లలోని చేప పిల్లలను చెరువుల్లోకి విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందన్నారు. ముదిరాజ్ వర్గాలకు మేలు చేసేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ఆగస్టు నెలలో జలవనరుల్లో చేప పిల్లలను విడుదల చేసిందని రావు గుర్తు చేశారు.




ఫెమినా మిస్ ఇండియా (తెలంగాణ) ప్రకృతి కంభం, భవ్యరెడ్డి (ఆంధ్రప్రదేశ్) శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ (ఎన్ఐఎఫ్‌డీ)లో సందడి చేశారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థను సందర్శించిన, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్







**వికారాబాద్ సెప్టెంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి-** జిల్లా గ్రంథాలయ సంస్థ :వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయమును రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు . డా. రియాజ్ శు క్రవారం సందర్శించినారు ఈ సందర్భంగా డా. రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పన కృషి చేస్తామని పాఠకులు , విద్యార్ధిని , విద్యార్థులు , ఉద్యోగార్డులకు పోటి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవ్వాలో సలహాలు సూచనలు చేయడం జరిగినది. జాబ్ కాలెండర్ ప్రకారం నోటిపికేషన్లు వస్తాయని చక్కని ప్రణాళికతో స్కూలు పుస్తకములు , ఇం టర్ పుస్తకములు , జనరల్ పుస్తకములు చదవడం ద్వారా లబ్ది పొందుతారని తెలియజేశారు. రాష్ట్రం లోని అన్ని గ్రంథాలయాలలో వికారాబాద్ కేంద్ర గ్రంథాలయమ లో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని , ఉద్యోగార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని తెలియజేయాశారు ఉద్యోగార్థులు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీ. పి .సురేష్ బాబు గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని సినీ రచయిత కొరటాల శివతో కలిసి దర్శించుకున్న చేవెళ్ల శాసనసభ్యులు కాలేయాదయ్య





**శంకర్‌పల్లి సెప్టెంబర్ 20 నవభూమి విలేకరి-** గత రెండు రోజులుగా తీర్థ యాత్రలకు వెళ్లిన శాసనసభ్యులు కాలే యాదయ్య అరుణాచలం శివునికి గిరి ప్రదక్షిణ చేసి అనంతరం తిరుపతిలో శ్రీ వారిని దర్శించుకొని చేవెళ్ల ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని ఆ స్వామివార్లను వేడుకొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు

# మహిళలకు అండగా సఖి కేంద్రం - అవగాహన సదస్సు

■ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అక్కపల్లి గాయత్రి





**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** స్త్రీలను హింసించకుండా, స్త్రీలకు సమాజంలో స్వేచ్ఛనిస్తూ వారి హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ చూసుకుంటూ ఆనందంగా కుటుంబంతో జీవించాలని సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ చిన్నయ్య ల ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రం లోని రైతు వేదికలో జరిగిన మండల సమాఖ్య కార్యక్రమంలో పాల్గొని సమాజంలో మహిళలు,బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు,వారిపై జరిగే వేదింపులపై సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి మాట్లాడారు.స్త్రీలపై జరిగే హింసను నివారించడం కోసం,స్త్రీలపై హింస జరిగినప్పుడు ప్రతి ఒక్కరు స్పందించి,హింసించ బడిన మహిళలకు చేయూత నిస్తూ మానవత్వం చాటుకోవాలని,సమాజంలోని పురుషులు స్త్రీలను హింసించ కుండా చూసుకొని వారితో కలిసి సంతోషంగా జీవిస్తూ,వారి స్వేచ్ఛకు, హక్కులకు భంగం కలగకుండా కాపాడుకొంటూ,స్త్రీ లను అన్ని రంగాల్లో రానించే విదంగా కుటుంబసభ్యులు సపోర్ట్ చేయాలని కోరారు. ఎక్కడైనా స్త్రీ హింసకు గురైతే వెంటనే 181 టోల్ ఫ్రీ నెంబర్ కానీ,100 కానీ ఫోన్ చేయాలని, విద్యార్థినులు అయితే 1098 కి కాల్ చేయాలని కోరారు.బాధిత మహిళకి సఖి కేంద్రం ఎల్లవేళలా ఒక తల్లిలా అందుబాటులో ఉంటు హక్కున చేర్చుకుని బాదిత మహిళకు సపోర్ట్ చేస్తూ,ఐదు రకాల సేవలు అయినటువంటి కౌన్సిలింగ్,న్యాయ సహాయం,వైద్య సహాయం, పోలీస్ సహాయం,తాత్కాలిక వసతితో పాటు బాధిత మహిళకి సఖి కిట్టును కూడా ఉచితంగా అందిస్తుందని తెలిపారు.ఆపదలో ఉన్న మహిళ వెంటనే సఖి టోల్ ఫ్రీ నెంబర్ 8500 009433 కి కాల్ చేస్తే,మా సిబ్బంది వెంటనే స్పందిస్తారని, మహిళా సఖి సెంటర్ కి రాలేని పరిస్థితిలో ఉంటే మా టీం వెళ్లి మహిళని రక్షించి సఖి సెంటర్ కు తీసుకువచ్చి అమే సమస్య పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్ డిఓ గోవింద్,ఎపియమ్ లవన్ కుమార్, సోషల్ కౌన్సిలర్ మాదవి,మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ దండోరా కమిటీలలో చేరిన మాదిగ సంఘాల నేతలు!!

■ సంఘంలో చేరిన వారికి కండువా కప్పి, నియామక పత్రాలను అందజేస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ





**వీపనగండ్ల సెప్టెంబర్ 21 నవభూమి-** మాదిగ జాతి హక్కుల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ దండోరా మహబూబ్ నాగర్ జిల్లా అధ్యక్షుడు గంగారం భీమ్ రాజ్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమం అనంతరం తెలంగాణ దండోరా చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు తెలంగాణ దండోరా సంఘంలో చేరడం జరిగింది, తెలంగాణ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వెంకట రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి కొమ్ము రాజు మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర యువసేన ప్రధాన కార్యదర్శిగా తుంగ శ్యాంసుందర్ మాదిగ, తెలంగాణ దండోరా విద్యార్థి ఫోర్స్ మహబూబ్ నగర జిల్లా కన్వీనర్ గా కామారం శ్రీనివాస్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకొని, వారికి రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర జిల్లా అధ్యక్షుడు గంగారం భీమ్ రాజు మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అనుపాటి మహేష్ మాదిగ, జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాదిగ, తెలంగాణ దండోరా నాయకులు, తెలంగాణ దండోరా విద్యార్థి ఫోర్స్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు వరం

■ మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం పేదింటి అడబిడ్డలకు వరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ద్వారక గార్డెన్స్ లో మెదక్ పట్టణం మరియు మెదక్ మండలంకు సంబంధించి 116 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరం అని ఆయన అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామినిచ్చారు. ఈ కార్యక్రమంలోమెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, సమీ, లక్ష్మినారాయణగౌడ్, ఆవారి శేఖర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు హాఫీజొద్దీన్,గోదల సాయిరాం, రాగి అశోక్, గూడూరి క్రిష్ణ, బొజ్జ పవన్, మేడి మధుసూదన్ రావు, జ్యోతి క్రిష్ణ , దేవులా, రమేశ్, గూడూరి శంకర్, అశోక్, నాగిరెడ్డి, శివరామక్రిష్ణ, పురం వెంకటనారాయణ, మనోజ్ కుమార్ లతో పాటు మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయంలోనే పేదలకు లబ్ధి

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన పార్టీ ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం



**కురవి సెప్టెంబర్ 20 నవభూమి:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే పేదలకు సంపూర్ణ లబ్ధి చేకూరుతుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం అన్నారు. శుక్రవారం నల్లెళ్ళ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెప్పులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు. మండల నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల కబ్జాకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

## ఎమ్మార్వోకు మండల కాంగ్రెస్ నాయకుల వినతి పత్రం



**జన్నారం, నవభూమి :-** మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన చెరువుల యొక్క హద్దులను గుర్తించాలని అలాగే ప్రభుత్వ భూమిని చెరువులను ఎవరైనా కబ్జాకు పాల్పడితే వారిని గుర్తించి ప్రభుత్వపరంగా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా శుక్రవారం మండల తహసిల్దార్ రాజాం రామ్ మోహన్ కు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, గుర్రం మోహన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, మిక్కిలి నేని రాజశేఖర్, మేకల మాణిక్యం, మచ్చ శంకరయ్య, షఫీ ఉల్లా, కరుణాకర్, రియాజ్, ఇమ్రాన్, పంకజ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ ర్యాలీ

**చొప్పదండి, సెప్టెంబర్ 20 (నవభూమి):** చొప్పదండిలో జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత-హి-సేవ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ చౌక్ వరకు ర్యాలీ, రన్ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. పట్టణ ప్రజలకు, విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, సింగిల్ యూజ్ వాడకంపై నిషేధం ,పరిసరాల పరిశుభ్రత ,తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కల్పించారు. విద్యార్థులు చేసిన వేస్ట్ ఆర్ట్ కళా ప్రదర్శన తిలకించారు. పట్టణంలోని మాంసం విక్రయదారులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యర్థ పదార్థాలను ప్రత్యేక వాహనానికి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాయకులు మల్లేశం, నరేష్, గంగయ్య, సాంబయ్య, కృష్ణ ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీల ఆధ్వర్యంలో మండల, కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి దిగ్బంధం కార్యక్రమం

## ■ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**వికారాబాద్ సెప్టెంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు కలెక్టర్ శుక్రవారం కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించడం జరిగింది. ఇందులో భాగంగాశేరి లింగంపల్లి
మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం ఇవ్వడం జరిగింది. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ సోనియా గాంధీ రేవంత్ రెడ్డి గారు చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42% రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని ఓ యు.కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్ ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50% రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకప్రా మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరడం జరిగింది రాజకీయ సామాజిక న్యాయం ముఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను మేమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుంది బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50% బీసీలకు కేటాయించాలని మేము 56% ఉన్నా మాకు 50% నిధులు ఖర్చు చేయడం లేదు ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50% రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్,

ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహ యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్, ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎం ఆర్ ఓ గారికి మెమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

## ■ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్‌లతో సమానం. కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్

**కాటారం, సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం క్రాస్ రోడ్ వద్ద కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆద్వర్యంలో శనివారం ఉదయం ప్రజలకు, వ్యాపారస్తులకు సీసీ కెమెరాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. గంగారం క్రాస్ రోడ్ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగ పడుతుందన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుల తో సమానమని, ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు తో నేర నియంత్రణ సాధ్య మవుతుందని, నేరాలకు గాని,




అసాంఘిక కార్య క్రమాలు జరిగినప్పుడు సంబంధిత నిందితులను త్వరగ గుర్తించేందుకు వీలు ఉంటుందన్నారు. సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్‌లు, గ్రామంలో బెల్టుషాపులు నిర్వహిస్తే మాకు సమాచారాన్ని అందిస్తే వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల రాష్ట్ర సదస్సు

**చొప్పదండి, సెప్టెంబర్ 20 (నవభూమి):** రాష్ట్ర మత్స్యకారుల సదస్సు ఈనెల 25వ తేదీన హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అఖిలభారత మత్స్యకారులు, మచ్చ కార్మిక సమాఖ్య జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ తెలిపారు. ఈనెల 26 27 తేదీలలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా స్థాయి ముఖ్య బాధ్యులకు రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు. చొప్పదండి ముదిరాజ్ సంఘం లో శుక్రవారం రాష్ట్ర సదస్సు గోడపత్రికను జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేశం, నూనె శేఖర్ ఆవిష్కరించారు. చెరువులు, కుంటలు కబ్జాలు కాలుష్యం నుండి కాపాడాలని మత్స్య వృత్తి రక్షణ, ఉపాధి, జీవిత భద్రత కల్పించాలని గోడ పత్రికలో పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు





**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి లో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగోతు సుగుణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వాలు నమోదు చేశారు.గ్రామంలో మహిళలు చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంగొత్తు సుగుణ, చింతకాని మాజీ ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, డిఏంసిసి జనరల్ సెక్రటరీ ఏలుబాక సుజాత, మహిళా కార్యకర్తలు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంగళపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం



**చొప్పదండి, సెప్టెంబర్ 20 (నవభూమి):** ఐసిడిఎస్ ప్రాజెక్టు గంగాధర ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని మంగళపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసము, శుక్రవారం సభనిర్వహించారు. పోషకాహార ప్రాముఖ్యత, ఎనీమియా, కిచెన్ గార్డెన్,ఆరోగ్య మహిళ ప్రోగ్రాం,పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రమాదేవి, ఏఎన్ఎం సుజాత, అంగన్వాడీ టీచర్ సరోజ, వెల్మ నాగిరెడ్డి గడ్డం మోహనరెడ్డి ఆశ తల్లులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బందిని నియమించాలని ఎమ్మెల్యే కనకయ్య వినతి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 20:** గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోరుతూ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టియానో జెడ్ చొంగ కు విన్నవించారు. ఈమేరకు రాష్ట్ర కార్యదర్శి కి అందించిన వినతిపత్రం ప్రతులను శుక్రవారం గార్లలో విలేకరులకు అందించారు. గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు సంబంధించిన అన్ని వసతులున్న వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో హెల్త్ సెంటర్ కు వచ్చే రోగులు నిరాశ నిస్పృహలకు లోను అవుతున్నారని ఆ వినతి పత్రం కనకయ్య తెలిపారు. దీంతో స్పందించిన రాష్ట్ర కార్యదర్శి వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు చేపట్టుతామని హామీనిచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా మండలం పరిధిలోని సత్య నారాయణ పురంలో నిర్మాణం చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ సేవలను పునరుద్ధరణ చేయాలని విద్యుత్, ఇంధన శాఖ రాష్ట్ర కార్యదర్శి డి. రోనాల్డ్ రోజ్ కు మరో వినతి పత్రం అందజేయగా పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి సబ్ స్టేషన్ నుంచి ఆయా గ్రామాలకు విద్యుత్

### పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న

# ఆర్థిక సమస్యలపై మెమోరండం సమర్పణ







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 20 ( నవభూమి ):** జైపూర్ మండలం పంచాయతీ కార్యదర్శులు మంచిర్యాల జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు ఆర్థిక మరియు మానసిక సమస్యల గురించి జైపూర్ మండలం మంచిర్యాల జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. అందులో క్లుప్తంగా గ్రామపంచాయతీలలో తీవ్ర నిధుల కొరత ఉన్నందున గ్రామపంచాయతీ రోజువారి కార్యకలపాలకుగాను పంచాయతీ కార్యదర్శులకు వారి జీతం డబ్బుల నుండి డబ్బులు ఖర్చు చేస్తున్నారు. ఇట్టి విషయమై కార్యదర్శులు తీవ్ర మానసిక మరియు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో రాబోయే రోజుల్లో బతుకమ్మ మరియు దసరా పండుగ ఏర్పాటు చేయవలసి ఉన్నందునగా కార్యదర్శులకు మోయలేని ఆర్థిక భారం మారనుందని ఇట్టి విషయం ప్రభుత్వానికి నివేదించి గ్రామపంచాయతీలకు తక్షణమే నిధులు విడుదల చేయించుటకు చొరవ తీసుకోగలరు అని మెమోరండం విషయాలు తెలియజేశారు. దీనితోపాటు మంచిర్యాల జిల్లాలోని 16 మండలాల్లో ఉన్న పంచాయతీ సెక్రెటరీలు పంచాయతీ అధికారుల నిధుల కొరత గురించి మెమోరండం ఇవ్వడం జరిగిందని చెప్పారు.

# మండలంలోని పలు గ్రామాలలో డ్రై డే కార్యక్రమాలు

- ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక
- విలాసాగర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం







**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పలు సబ్ సెంటర్ లలో శుక్రవారం డ్రై డే కార్య క్రమాలు నిర్వహించారు.విలాసాగర్ గ్రామంలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి,ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలి అని గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాల్లో కొబ్బరి బోండాలు,పాత టైర్లు,ప్లాస్టిక్ కవర్లు లేకుండా చూసు కోవాలని సూచించారు. మన ఇంటి చుట్టూ పరిసరాలు





పరిశుభ్రంగా లేకపోతే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కలరా, చికెన్ గున్యా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు,బాలంతలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ప్రజలు జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని, అశ్రద్ధ చేయకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం వైద్యాధికారిని డాక్టర్.మౌనిక, ఏంఎల్ఏచ్ పి డాక్టర్ సుమన్, డాక్టర్ ప్రియాంక, హెల్త్ సూపర్ వైజర్ సరళ,హెల్త్ అసిస్టెంట్స్ టీ.సమ్మయ్య,కాపర్తి రాజు ఏఎన్ఎం రజిని,ఆశా రజిత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వలన మానసిక ఆరోగ్యంతో పాటు ఉద్యోగాలు లభిస్తాయి

- ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఎస్ఐ జగదీష్

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 20** క్రీడా పోటీలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం ఉద్యోగాలు కూడా లభిస్తాయని తిరుమలాయపాలెం ఎంపీడీవో సిలార్ సాహెబ్ ఎస్సై కూచిపూడి జగదీష్ మండల విద్యాధికారి ఎం శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను వారు ముగ్గురు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తూ మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు వీటితోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పారు ప్రతి ఒక్క విద్యార్థి విద్యలో పోటీపడినట్లు క్రీడారంగంలో పోటీపడాలని సూచించారు ఈ క్రీడా పోటీల్లో సీనియర్ కబడ్డీ బాలురు ప్రథమ బహుమతి తిరుమలాయపాలెం టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి విద్యార్థులు కైవాసం చేసుకోగా ద్వితీయ బహుమతి ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు సీనియర్ బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎస్ కాకరవాయి పాఠశాల విద్యార్థులు ప్రథమ శ్రేణిలో నిలవగా పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ద్వితీయ శ్రేణిలో నిలిచారు జూనియర్ బాలికల విభాగంలో కాకరవాయి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు ప్రథమ బహుమతి గెలుపొందగా పిండిప్రోలు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ శ్రేణిలో నిలిచారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్



**(మందమర్రి 20 సెప్టెంబర్ నవభూమి)** పోషణ మాసంలో భాగంగా పట్టణంలోని స్థానిక 3,1వ జోన్ అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం తల్లులకు పోషకాహారం పై సూపర్వైజర్ సరిత,సిబ్బంది అవగాహన కల్పించారు.గర్భస్థ దశ నుండే సరయిన పోషకాహారం తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని వివరించారు. ప్రసవానంతరం గంట లోపు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం గర్భిణీలకు స్త్రీలకి శ్రీమంతం, ప్రీ స్కూల్ పిల్లల కి అక్షరాభ్యాసం, తల్లులకు హాండ్ వాష్ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీరంజని,లలిత ఆయా నిర్మల, తల్లులు పాల్గొన్నారు

# ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ గఫార్ మియా



**నర్సాపూర్ నవభూమి:** తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 2:30 వరకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని కొల్చారం మండల ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ గపార్ మియా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు తమ యొక్క భూ సమస్యల పరిష్కారానికై సంబంధిత పత్రాలతో తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో అందజేస్తే సంబంధిత రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.ఇక నుండి జిల్లా కలెక్టరెట్ కు వెళ్లాల్సిన అవసరం లేదని తహసీల్దార్ తెలిపారు.

# కారు ఢీకొని మహిళ మృతి



**నర్సాపూర్ నవభూమి:** రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం నాడు జాతీయ రహదారి 765 డి పై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలంలోని పోతంశెట్టిపల్లి పరిధిలో గల వడ్డెర కాలనీకి చెందిన ముద్దంగుల దుర్గమ్మ మెదక్ ఆసుపత్రికి వెళ్లి బస్సులో తిరిగి ఇంటికి వస్తుండగా పోతంశెట్టిపల్లి హెచ్పి పెట్రోల్ బంక్ వద్ద బస్సు దిగి ఇంటికి వెళ్తుండగా మెదక్ నుండి హైదరాబాద్ వెళుతున్న కారు వేగంగా వచ్చి మహిళను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది మృతురాలి భర్త ముద్దంగుల మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై మమ్మద్ గౌస్ అన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మేరకు

# ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు పరుస్తుంది

## ■ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ సెప్టెంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి-** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు మేరకు 6 గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు పరుస్తుందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు శుక్రవారం వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 లకే గ్యాస్ బండ లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు. ఈసందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీ లను అమలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఆరు గ్యారంటీ లను మీ గడప దాకా తెచ్చిస్తామని హామీ ఇచ్చాను, ఈరోజు వాటిని అందిస్తున్నాను. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నలబై ఎనిమిది గంటల్లోనే ఆర్టీసీ మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది ప్రజా ప్రభుత్వం. ఈ పథకం వచ్చినప్పటి నుండి వికారాబాద్ జిల్లాలో 1.70 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ ఖర్చుల కింద బీ ఆర్టిసి కి రూ.908 కోట్లు ఇచ్చింది. ప్రజలకు మేలు చేయాలని అన్ని పథకాలను అమలు చేయాలని ఉన్నది. కాని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించింది. అప్పుల కుప్ప చేసింది. పెద్ద కొడుకు అని చెప్పుకున్న ఆయన అందరిని నట్టేట ముంచిపోయిండు. రాష్ట్రాన్ని చిల్లంకొల్లం చేశాడు. భూములు, ఇసుక, కరంటు, నీళ్ళు అన్ని అమ్ముకున్నడు, దోచుకున్నాడు, గత ప్రభుత్వంలో ఒక్కటే కుటుంబం బాగుపడింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏ పథకం మొదలు పెడదామన్నా గత ప్రభుత్వం చేసిన అప్పులే అడ్డంపడ్తున్నాయి పైగా ప్రభుత్వం హామీలను అమలు చేయడం లేదని విమర్శలు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దడానికి రేవంత్ రెడ్డి రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొత్తం జీతాలు ఇచ్చే పరిస్థితి, ఇప్పుడు ఒకటో తేదీన జీతాలు అందుతున్నాయి. చరిత్రలో ఎక్కడా లేని విదంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫిని అందించారు హామీ ఇచ్చినట్లుగా త్వరలోనే మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పూర్ణచందర్రావు తహసిల్దార్ మనోహర్ ప్రవర్తి ఎంపీడీవో విజయలక్ష్మి ఎంపీ ఓ మనోహర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి జిల్లా పార్టీ నాయకుడు ఎన్ నరోత్తం రెడ్డి సుభాష్ గౌడ్ సిరాజుద్దీన్ ఎజాజ్ పటేల్ బాల్ రెడ్డి మాజీ సర్పంచులు రాజశేఖర్ యాదవ్ చౌహన్ హరీష్ సింగ్ మాజీ ఉపసర్పంచ్ మల్లారెడ్డి మాజీ ఎంపిటిసి భాస్కర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సురేందర్ మాణయ్య రాష్ట్ర సర్పంచుల సంఘం ఐక్యవేదిక మాజీ అధ్యక్షుడు కే సురేష్ వెంకటయ్య ప్రతాప్ రెడ్డి జైపాల్ ఎండి లాయఖ్అలీ మహమ్మద్ అస్లం ఎండి ఆఫీస్ కోఆప్షన్ సభ్యుడు బోగ్దద్ పటేల్ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య వేమారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శి డ్వాక్రా సంఘాల మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు









# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం

## ■ ధన్వాడ గ్రామ పంచాయతీని సందర్శించిన అధికారులు







**కాటారం,సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో శుక్రవారం రోజున డిఎల్ పిఓ, మండల పంచాయతీ అధికారి వీరస్వామి స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో బాగంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలకు, మహిళ లకు అవగాహన కల్పించారు.స్వచ్ఛత హి సేవ లో బాగంగా రహదారులను శుభ్ర పరుచుట,పిచ్చి మొక్కలను తొలగించుట, డ్రైనేజీ లు క్లియర్ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.డ్రై డే సందర్భంగా ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండ,పాత్రలలో దోమలు,ఈగలు పడకుండా చూడాలని,దోమల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు.కొన్ని వీధులలో శానిటేషన్ పనులు చేపట్టారు.తడి చెత్త,పొడి చెత్తను ట్రాక్టర్ సహాయంతో గ్రామ పొలిమేర లకు తరలించారు.ఈ కార్యక్రమంలో డిఎల్ పిఓ,ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా సభ్యత్వం చేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటండి

## చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 20 నవభూమి జిల్లా ప్రతినిధి-** కరోనా లాంటి కష్ట సమయంలో ప్రతి పౌరునికి వ్యాక్సిన్ అందించి, ప్రపంచ దేశాల చూపు భారత్ పైపు చూసేలా చేసిన ఘనత ప్రధాని మోడీదిలివిచ్చిన్నకర విద్రోహ పార్టీలను వీడి, దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చే భారతీయ జనతా పార్టీలో చేరండి. ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదులి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గం బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు. ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్ రాష్ట్ర నాయకులు శివరాజ్ నవీన్ కుమార్ సదానంద రెడ్డి పాండు గౌడ్ మండలంలోని బిజెపి కార్యకర్తలు అభిమానులు వడ్ల నందు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మున్నూరుకాపు కామారెడ్డి జిల్లా ఇంచార్జీగా మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ చల్ల నరేందర్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** మున్నూరు కాపు సంఘం కామారెడ్డి జిల్లా ఇంచార్జీగా మెదక్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకుడు చల్ల నరేందర్ నియామక మయ్యారు. ఈమేరకు సంఘం రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తంరావు ఆద్వర్యంలో గురువారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలోనియామక ఉత్తర్వులు అందజేశారు. అక్టోబర్ 28న గజ్వేల్ లో రాష్ట్ర మున్నూరు కాపు సమావేశం నిర్వహించనున్నట్లు నరేందర్ తెలిపారు. ఆ సమావేశంలో భవిష్యత్తు కార్యచరణను రూపోందించడం జరుగుతుదని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన నందుకు సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# మిర్చి పంటలో సస్య రక్షణ పద్ధతులు పాటించాలి

**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 20:** మిర్చి పంటలో సమగ్ర పోషణ యాజమాన్య, పద్ధతులు సమగ్రమైన సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించ వచ్చు నని గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు రైతులకు సూచించారు. మండలం పరిధిలోని మర్రి గూడెం లో శుక్రవారం మిర్చి క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి పంట సోకే చీడపీడల నివారణకు వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు రైతులు విధిగా పాటించడంతో పాటు తాము సూచించే క్రిమిసంహారక మందులను పిచికారి చేయాలని కోరారు. రసాయనిక ఎరువులు, మందులను తగిన మోతాదులో వాడాలని, కాంప్లెక్స్ ఎరువులను దుక్కి లో దున్ని వేస్తే మొక్క ధృడంగా పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. రైతులంతా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని పంటలను సాగు చేయాలని రామారావు సూచించారు.

# దళితులకు ఇండ్ల స్థలాల కోసం ఇచ్చిన భూమిని ధోరణిలో పట్టా

## భూమిగా మార్చి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన రెవెన్యూ అధికారులు

- గౌడిచర్ల దళితుల ఇండ్ల స్థలాల జోలికొస్తే ఊరుకోం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** జిల్లా కేంద్రం సంగారెడ్డి మండలం గౌడిచర్ల గ్రామంలో గత 50సంవత్సరాల క్రితం ప్రభుత్వం దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఇప్పుడు ఇతరులకు పట్టా చేయడం అన్యాయమని దళితుల ఇండ్ల స్థలాలను కాపాడాలని కోరుతూ బాధితులతో కలిసి గ్రామంలో సర్వే నం 653ను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్)ఆధ్వర్యంలో పర్యటించి వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే నం 653లో 4ఎకరాల 3గుంటల భూమిని 50సంవత్సరాల క్రితం దళితులకు ఇండ్ల స్థలాల కోసం సుమారు 40మందికి ఒక పట్టాదార్ వద్ద రేజూమ్ చేసుకొని ఇచ్చారని ఇదే గ్రామంలోని ఇతర పేదలకు వేరే సర్వే నంబర్ లో కూడా ఇండ్ల స్థలాలకోసం ఇచ్చారని కానీ దళితులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల జోలికి మాత్రమే పట్టేదార్ వస్తున్నారని ఇందులో కొంత భాగం వేరే వాళ్లకు అమ్మడం సరికాదని అక్రమంగా భూమి పట్టా రిజిస్టర్ చేసిన అడకారులపై చాట్టపరమైన చేర్యలు తీసుకోవాలనిఅక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఇప్పటికే ఇక్కడ కొంతమంది దళితులు ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని కొంతమంది డబ్బులు లేక ఇండ్లు కట్టుకోదని అలాంటి వారికి ప్రభుత్వం తరపున ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేశారు.

దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త నాగరాజ్ ఇళ్ల స్థలాల బాధితులు రమేష్ సమ్మయ్య బాలయ్య రవి నర్సింలు శ్రీనివాస్ శోభ కిష్టయ్య భాగ్యమ్మ విట్టల్ ప్రసాద్ కిషన్ ప్రవీణ్ బాధిత దళిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# బస్సుల కోసం విద్యార్థుల ధర్నా

- షాద్ నగర్ డిపో మేనేజర్ తీరుపై విద్యార్థుల ఆగ్రహం



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** తాము షాద్నగర్ ప్రాంతం వెళ్లి విద్యను అభ్యసించేందుకు సరిపడా బస్సులు లేవని, దీంతో చదువుకు దూరంగా ఉండే ప్రమాదం ఉందని పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ తీరుపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారు. పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళేందుకు బస్సులు సరిపడలేక, అవి రాక, వచ్చిన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని నిరసిస్తూ శుక్రవారం బాలనగర్ – ఉదిత్యాల రహదారిపై ఈదమ్మ గడ్డ తండా వద్ద రాస్తారోకో నిర్వహించారు. బాలనగర్ మండలంలోని అనేక గ్రామాలు, తండాలకు చెందిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని , వారికి సమయానికి సరిపడా బస్సులు లేక ఏరా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ దేవజా నాయక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్. లచ్చిరాం నాయక్, శంకర్ నాయక్, రవి నాయక్, రాములు నాయక్ తదితరులు పేర్కొంటున్నారు. విద్యార్థులతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. పిల్లలే అని కాదు వివిధ గ్రామాల నుంచి వస్తున్న గ్రామ ప్రజలు, ఉద్యోగులు ఇలా ఎందరో ప్రజలు బస్సులు సరైన టైంకు రాక తమ ఊళ్లోనే గంటల కొద్దీ ఎదురుచూడడం జరుగుతుందని వాపోయారు. సమయపాలన లేకుండా తిరుగుతున్న బస్సుల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనీ, షాద్ నగర్ డిపో మేనేజర్, ప్రభుత్వ అధికారులు స్పందించి అధిక బస్సులన్ని అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వ్యభిచార గృహం నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్



**రామకృష్ణాపూర్ 20 సెప్టెంబర్ నవభూమి:** వ్యభిచార గృహం నిర్వహిస్తున్న దంపతులను శుక్రవారం పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు.మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పద్మావతి కాలనీ గద్దె రాగడిలో వ్యభిచార గృహం నిర్వహిస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రాజశేఖర్ కు వచ్చిన నమ్మదగిన సమాచారం రాగా,తమ సిబ్బందితో కలిసి ఒక ప్రైవేట్ ఇంటి నందు తనిఖీ చేశామని తెలిపారు. తనిఖీలలో మహమ్మద్ మొయిన్, శుక్కుల అవంతి అనే దంపతులు, పత్తి సత్తమ్మ అనే మధ్యవర్తి ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు కు చెందిన ఒక మహిళతో వ్యభిచారం నడిపిస్తున్నట్లు తెలిపారు.వీరిని విచారించగా సోషల్ మీడియాలో అందమైన అమ్మాయిల ఫోటోలను వారి ఫోన్ నెంబర్లను తెలుసుకొని వారిని ఇక్కడకు పిలిపించి ఇంటిలో గత కొన్ని రోజులుగా వ్యభిచార గృహం నడుపుతున్నట్లు అంగీకరించారని తెలిపారు.అక్రమంగా వ్యభిచారం నడపడమే కాక సమాజంలో యువకులు చెడు వ్యసనాలకు బానిసలవుటకు కారణం అవుతున్నందున వ్యభిచార గృహం నడుపుతున్న మహమ్మద్ మోయిన్, సుక్కుల అవంతి వీరికి అమ్మాయిలను సరఫరా చేస్తున్న పత్తి సత్తమ్మతో పాటు ఒక విటుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.బాధిత మహిళను సఖి సెంటర్ తరలించడం జరిగిందని తెలిపారు. వ్యభిచార గృహం నడుపుతున్న దంపతులను పట్టుకున్న రామకృష్ణాపూర్ పోలీసులను బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ అభినందించారు.

# నిధుల దుర్వినియోగానికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**బిఆర్ఎస్ నాయకుల అండదండలతో అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపణ**

**పంచాయతీ కార్యదర్శిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని వినతి**

**జిల్లా పంచాయతీ అధికారికి మెమోరాండం అందించిన చింతపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మహేష్**



**కురవి సెప్టెంబర్ 20 నవభూమి:** శిరోలు మండలంలో చింతపల్లి గ్రామ కార్యదర్శి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఆ పార్టీ నాయకుల అండదండలతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పంచాయతీ అధికారికి చింతపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెర్రిపోతుల మహేష్ మెమోరండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే అనేకసార్లు ఈ విషయాన్ని ప ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని వాపోయారు అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి చేసిన అవినీతిపై న్యాయపరమైన విచారణ చేయాలని కోరారు. తక్షణమే ఘటనపై స్పందించిన డిపిఓ విచారణకు ఆదేశించారు... కాగా అవినీతి సొమ్మును తిన్న పంచాయతీ కార్యదర్శి నుండి జత్తు చేయాలని ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

# బంగారం దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలుశిక్ష

**కొత్తగూడెం సెప్టెంబర్ 20 నవభూమి ప్రతినిధి:** బంగారం దొంగతనం కేసులో ఆరుగురు మహిళలకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.సుచరిత శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం కు చెందిన జాజిరియా సునీత వేంగనపాలెం క్రాస్ రోడ్డు వద్ద బంగారం షాప్ నడుచున్నది. 13 అక్టోబర్ 2017న బంగారం షాపులో బంగారం కొనేవాళ్ళ రద్దీ ఎక్కువగా ఉన్నది. గుర్తుతెలియని మహిళలు బంగారు నగలు చూసి కొనకుండా వెళ్ళిపోయారు. తనకు అనుమానం వచ్చి సిసి ఫ్టుజి చూడగా ఒకరు దొంగతనం చేసిన వస్తువును మరొకరికి ఇస్తూ అలా మొత్తం అందరు కలిసి వెళ్లిపోయారు. వెండి పట్టీల విలువ 7వేల రూపాయలు చేస్తుంది. వారిని వెతకగా దొరకనందున జూలూరుపాడు పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ కేసు నమోదు చేసుకొని అప్పటి వరంగల్ జిల్లా నరసింహుల పేట మండలము పకీర తండా బొడ్డు తండాలకు చెందిన గుగులోతు కోబి.భూక్య మంక్తి భూక్య అంకు, భూక్యా సీత, ఆంగోతు రాజి,లాకావత్ కాళీ లు దొంగతనం చేసి చేసినారని వారి దగ్గర వెండి పట్టీలు రికవరీ చేసి ,దర్యాప్తు అనంతరం ఆరుగురు మహిళలపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశాడు. కోర్టులో ఏడుగురు సాక్షుల విచారించిన అనంతరము వారిపై నేరం రుజువుగా ఆరుగురు మహిళల కు ఒక్కొక్కరికి ఆరు నెలల జైలు, శిక్ష 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసెక్యూషన్ ను విశ్వశాంతి నాగలక్ష్మి లు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ వి. రామమూర్తి,లైజాన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పీ. ఎస్. జూలూరుపాడు పిసి. పీ.ఉపేందర్ రావు లు సహకరించారు.

# తల్లి బిడ్డల సంక్షేమం కోసం పోషణ అభియాన్

- పోషణ అభియాన్‌లో కిశోర బాలికల రక్తహీనత నిర్మూల చర్యలు చేపట్టాలి
- గర్భిణీ స్త్రీలకు ముర్రుపాల ఆవశ్యకత మీద అవగాహన కల్పించాలి
- జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లి, బిడ్డలకు సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలకు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకు పోషకాహారం కోసం ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకునేలా వారిని చైతన్య పరచాలన్నారు. జిల్లాలో ఈ నెల ఒకటి నుండి 30 వరకు నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసంలో సిబ్బంది, ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల పోషణ, పోషకాహారం, పరిశుభ్రతపై వివరించాలన్నారు. జిల్లాలోని 1504 అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, తల్లి, బిడ్డల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ప్రతిరోజు గర్భిణీలకు, బాలింతలు, పిల్లలకు పాలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన హారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి, ఆశ, వైద్య సిబ్బంది సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, పోషణ, ఆరోగ్య శుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మురుపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించేలాచూడాలన్నారు. ముర్రుపాలు తాపడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు, రోగనిరోధక శక్తి పెంపొందించుకుంటారని తెలిపారు. పోషణ లోపం కలిగిన పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని ఆరోగ్యవంతులుగా మార్చేలా చర్యలు చేపట్టాలన్నారు., ప్రతి చిన్నారి వయసుకు తగిన బరువు, ఎత్తు ఉండేలా పోషక ఆహారాన్ని అందించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. రక్తహీనత లోపం లేకుండా గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి పోషణ విలువలు ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు రాగులు, జొన్నలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు వంటివి తీసుకోవాలని సూచించారు. వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని మహిళా శిశు సంక్షేమ అధికారిణి ని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు, అంగన్వాడి, వైద్య శాఖ సిబ్బందిచే కలెక్టర్ పోషణ అభియాన్ కార్యక్రమం అమలుపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం, చిన్నారులకు అక్షరబ్యాస కార్యక్రమం, అన్నప్రాస కార్యక్రమం నిర్వహించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, 7 వ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు, అంగన్వాడి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లి, బిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళా, శిశు సంక్షేమం,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ తల్లి బిడ్డల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు వివిధ అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ప్రదర్శించిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డా 'గాయత్రీ దేవి , జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా పిడి గీత, సిడిపిఓలు, సూపర్వైజర్లు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పంటసాగు నమోదు పరిశీలన

- ఏఈఓలు పంట నమోదును విధిగా నిర్వహించాలి
- రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ గ్రూపింగ్ చేయండి.
- జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల





**కురవి సెప్టెంబర్ 20 నవభూమి:** వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నమోదు చేస్తున్న విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల శుక్రవారం పరిశీలించారు. మండలంలోని నల్లెల్ల గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల పర్యటిస్తూ వివిధ పంటలను క్షేత్రస్థాయిలో ఆమె తిరిగి పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు, రైతులతో ముచ్చటించిన ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు తమ విధిగా పంట నమోదును నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా రైతు రుణమాఫీ కొరకు కుటుంబ నిర్ధారణ కొరకు అర్హులైన రైతుల ఫ్యామిలీ గ్రూప్ ఇన్ చేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అదేవిధంగా వరినాటు వేసి నేల పూర్తయిన రైతులందరూ రెండో దోఫా యూరియా, పొటాష్ ఎరువులను ఎకరాకు 25 కిలోల చొప్పున చెల్లుకోవాలని ఆమె సూచించారు. ఆమె వెంట కురవి మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, విస్తరణ అధికారిని రాజేశ్వరి, నల్లెల్ల గ్రామ విఆర్ఏ గౌస్ పాషా పాల్గొన్నారు.

# మెదక్‌లో వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

## నిందితుని నుండి 2లక్షల నగదు,17.5 బంగారం స్వాధీనం

## మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్



**మెదక్ ప్రతినిధి నవభూమి-** గత మూడు మసాలుగా మెదక్ పట్టణంలో వరుస దొంగతనాలు చేసున్న వ్యక్తి పట్టణ పోలీసులు అరెస్టు చేసినట్లు మెదక్ డిఎస్పీ ప్రసన్న కుమార్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ సీ ఐ నాగరాజు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గత 3 నెలలుగా మెదక్ లో వరుసగా ఫతేనగర్ జాంబికుంట , దాయార కాలనిలలో దొంగతనాలు చేసిన వ్యక్తిని పట్టుకోవడం జరిగిందన్నారు. మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ మండలం తొగిట గ్రామానికి చెందిన మాచబోయిన మహేష్ కుమార్ ఈ దొంగతనాలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఆ దొంగ నుండి 2లక్షల నగదు తో పాటు 6 గ్రాముల బంగారు ఉంగరం మరియు 11.5 గ్రాముల బంగారం ని స్వాదీనం చేసుకుని అట్టి వ్యక్తిని జుడీష్యల్ రిమండ్ కి తరలించడం జరిగిందని తెలిపారు.ఈ కేసు లో నేరస్తున్ని పట్టుకోవడానికి కృషి చేసిన ఐ డి పార్టీ కానిస్టేబుల్ దుర్గా రెడ్డి,నర్సింలు, ప్రశాంత్ ల ను ఆయన అభినందించారు.

# 21న బంద్‌ను జయప్రదం చేయండి: కొడెం వెంకటేశ్వర్లు

**గుండాల సెప్టెంబర్ 20 నవభూమి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జైనూరు మండల కేంద్రానికి చెందిన ఆదివాసి మహిళపైన ఎస్కే ముద్దాం అత్యాచారం చేసి హత్యా ప్రయత్నం చేసిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి విచారణ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఆరు నెలలలోపు అతనిని బహిరంగంగ ఉరిశిక్ష విధించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ కోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈనెల 21న బంద్ పాటించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ తీర్మానం చేయటం జరిగింది. ఆదివాసి మహిళలపైన అగాయిత్యాలకు పాల్పడుతున్న ఇలాంటి వ్యక్తులకి అత్యాచారానికి పాల్పడకుండా ఉండాలంటే వీరికి బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల వ్యాపారస్తులు అలాగే ఆర్టీసీ బస్సులు వివిధ ట్రాన్స్పోర్ట్ లారీలు ఆటోలు కార్మికులు కర్షకులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అత్యాచారాన్ని గురైన మహిళకి సహాయ సహకార అందిస్తూ బందు పాటించాలని, అదేవిధంగా ఆదివాసి ఉద్యమానికి ఆదివాసీలు ఎస్సీలు బీసీలు ఓసీలు మైనార్టీలు అందరూ భాగస్వాములై బంద్ పాటించాలని తెలియజేశారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు: తల్లాడ ఎస్సై కొండలరావు



**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 20:** తల్లాడ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కొండలరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గొల్లగూడెం కట్టలేరు బాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం తన దృష్టికి వచ్చిందన్నారు. ట్రాక్టర్ల యజమాను లను పిలిపించి హెచ్చరించడం జరిగింది అన్నారు

# బాలల హక్కులను కాపాడడం మన అందరి కర్తవ్యం

■ **జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**నవభూమి న్యూస్ ఆసిఫాబాద్ సెప్టెంబర్ 20, 2024 :** బాలల హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని గన్నారంలో గల మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే, గిరిజన సంక్షేమ పాఠశాలలలో ప్రత్యేక సంకల్ప అవగాహన కార్యక్రమంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ లతో కలిసి హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలబాలికలకు విద్య ఎంతో ముఖ్యమని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని తెలిపారు. చదువు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం, సైబర్ క్రైమ్స్, బాల్యవివాహాలు, బాలల తరలింపు ఇలాంటి వివిధ అంశాలపై వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యము అని, ఆరోగ్యంతోనే ఏదైనా సాధించవచ్చని, ఎంచుకున్న లక్ష్యాలను సాధించడంలో విద్య, ఆరోగ్యం ఎంతో దోహదపడతాయని అన్నారు. సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలంటే సమాజం లో జరిగే ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, బాలలకు గల హక్కులు తెలుసుకొని ఉండాలని తెలిపారు. మహిళా సాధికారత కేంద్రం, సఖి, వై.సి.పి.ఎస్. సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు / కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలు, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలలలో 25 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాడీ ఎవల్యూషన్, సైబర్ క్రైమ్స్, ఫోక్సో యాక్టివ్, సేఫ్ టచ్ అండ్ సేఫ్ టచ్, సమయపాలన, చదువు-ప్రణాళిక, ఆత్మ రక్షణ ఇతర విషయాల పట్ల, హెల్ప్ లైన్ నెంబర్ లపై అవగాహన





కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఈ టాపిక్స్ సంబంధించి ఐ.సి.పి.ఎస్., మహిళా సాధికారత కేంద్రం నుంచి సిబ్బంది ద్వారా వివరించి అనంతరం పిల్లలకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఒక్కో అంశానికి 3 ప్రశ్నల చొప్పున 10 అంశాలకు 30 ప్రశ్నలతో ప్రశ్నా పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష అయిన తర్వాత ఎవల్యూషన్ నిర్వహించి 30 నుంచి 25 లోపు, 25 నుంచి 20 లోపు, 15 నుంచి 20 లోపు, 10, 10 లోపు ఉన్న విద్యార్థుల యొక్క సంఖ్యను తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అవగాహన కల్పించిన అంశాలు విద్యార్థులకు ఏ మేరకు అర్థమయ్యాయో తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త శారద, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త గోపాలకృష్ణ, విద్యాశాఖ సెక్టార్ అధికారి శ్రీనివాస్, సఖి సి.ఎ. మమత, కౌన్సిలర్ శ్రీనిధి, మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక అక్షరాస్యత ప్రత్యేక అధికారి సాగర్, జెండర్ స్పెషలిస్టు రాణి, రాజేశ్వరి, ఐ.సి.పి.ఎస్. కౌన్సిలర్ రవళి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎదుగుదలపై పర్యవేక్షణ

**మోమిన్ పేట్-నవభూమి ప్రతినిధి-** మోమిన్ పెట్ మండల పరిధిలో మోరంపల్లి గ్రామంలో పోషణ మాసం లో భాగంగా శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలో మోరంగపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో రెండో సెంటర్లో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలోపిల్లల ఎదుగుదలపై పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు.పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలకి ఆకలి పరీక్షనే నిర్వహించి వాళ్లకి బాలామృతం పంపిణీ చేశారు. ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పిల్లల బరువుని తప్పనిసరిగా తీసుకోవాలని తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. పోషణ మాస మహోత్సవంలో భాగంగా తల్లుతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. దీనిలో భాగంగా పిల్లలకు గర్భిణీ స్త్రీలకు కిశోర బాలికలకు పోష ఆహారంపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం భారతి, రెండో సెంటర్ అంగన్వాడి టీచర్ జయప్రద, ఫస్ట్ సెంటర్ టీచర్ శ్రీకల, ఆశ వర్కర్ యాదమ్మ,



జయసుధ, ఆయాలు రాసమ్మ, జ్యోతి, పోష బాలికలు పాల్గొని విజయవంతం చేశారు

# రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాకాసి తండా

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 20-** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాకాసి తండా గ్రామం పూర్తిగా వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్యులైన గ్రామస్తులకు రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ కే శరత్ చౌదరి సహకారంతో సహకారంతో రోటరీ క్లబ్ చైర్మన్ కందుల కొండలరావు ఆధ్వర్యంలో రాకాసి తండా వరద నిత్యవసర సరుకులు వెయ్యి రూపాయల విలువ గలిగిన వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం తహసిల్దార్ పీవీ రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాతో పాటు ఆంధ్రాలో అనేక కుటుంబాలు వరద తాకిడికి నిరాశ్రేణి వారందరికీ తెలంగాణలో 25 లక్షల రూపాయల వ్యయంతో మరియు ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల రూపాయలు వేయంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో రాకాసి తండా గ్రామ ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తెలుసుకొని 78 కుటుంబాలకు నిత్యం వాడే వస్తువులు



పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. రాకాసి తండా ప్రజలు ధైర్యంగా ఉండాలని వారి ఆదుకోవడానికి వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద సంస్థలు ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు